బొమ్మలరామరం : మర్యాలలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

క్రీడలతో మానసికోల్లాసం

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 13 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని కాచారంలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, నాయకులు కానుగు బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామరం : మండలంలోని మర్యాలలో మచ్చ బాలకృష్ణగౌడ్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ మోకు మధుసూదన్‌రెడ్డి, కుర్మిండ్ల ఈశ్వర్‌గౌడ్, మచ్చ శ్రీనివాస్, చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, దేశెట్టి చంద్రశేఖర్, సుధాకర్, శ్రవణ్ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న తెలంగాణ నోడల్ ఆఫీసర్ వర్దన్‌రావు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● తెలంగాణ నోడల్ ఆఫీసర్ వర్దన్‌రావు

వలిగొండ, జనవరి 13 : కేంద్రం ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నోడల్ ఆఫీసర్ కమాల వర్దన్‌రావు(ఐఏఎస్) అన్నారు. శనివారం మండలంలోని రెడ్లరేపాకలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి, ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన, పోషన్ అభియాన్, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధాన మంత్రి జల్‌జీవన్ మిషన్, ప్రధానమంత్రి ముద్రా యోజన వంటి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక వృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం రైతులకు డ్రోన్ ద్వారా రసాయన ఎరువుల పిచికారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పరిపూర్ణచారి, మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేశం, మండల నోడల్ ఆఫీసర్ సుజల, ఇన్‌చార్జి జిల్లా ఉప వైద్యాధికారి సుమన్‌కల్యాణ్, ఏపీఎం జానీ పాల్గొన్నారు.

గోదాదేవికి అష్టోత్తర శతకలశాభిషేకాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

గోదాదేవికి అష్టోత్తర శత కలశాభిషేకం

వలిగొండ, జనవరి 13 : మండలంలోని వెంకటాపురం పరిధిలో గల మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం గోదాదేవికి అష్టోత్తర శత కలశాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ, అర్చనలతో ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మోహన్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.

కమలానగర్‌లో వీధులను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 13 : మండలంలోని ఇంద్రియాల, కమలానగర్‌లో శనివారం పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో శీతాకాల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఇంద్రియాలలో సంకెళ్ల మైసమ్మ ఆలయ పరిసరాల్లో కంపచెట్లు తొలగించి వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ దుర్గం సాయివర్ధన్, జ్యోతి, సర్పంచ్ దొడ్డి అలివేలు, కళాశాల అధ్యాపకులు, ఆఫీస్ సబార్డినేట్ అనసూయ, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామపంచాయతీ దృవీకరణ ఉంది. కావలసినవారు సంప్రః సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-314396

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | సూర్యాపేట : 9182777634 | కోదాడ : 9182777638

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు అద్భుతం

● ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 13 : పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు అద్భుతంగా ఉన్నాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లిలోని చేనేత సహకార సంఘంలో వస్త్రాలను పరిశీలించారు. చేనేత కార్మికుల గృహాలకు వెళ్లి వస్త్రాల తయారీ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయన్నారు. ఆయన వెంట ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, చేనేత సహకార సంఘం మేనేజర్ ఆంజనేయులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

భువనగిరి కలెక్టరేట్, జనవరి 13 : పట్టణ పరిధిలోని వెన్నెల కళాశాల సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన ఎదునూరి వెంకటేశ్(19) శుక్రవారం రాత్రి తన స్నేహితుడి పుట్టిన రోజుకు బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్లాడు. శనివారం ఉదయం గ్రామానికి వస్తుండగా పట్టణ పరిధిలోని రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలోని వెన్నెల కళాశాల వద్ద ప్రమాద సూచిక హద్దురాళ్లను ఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి ఎదునూరి కేశవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), జనవరి 13 : మండలంలోని పల్లెపహాడ్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిర్యాల నర్సయ్య శనివారం మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో అందజేసిన రూ.5వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలే మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకర్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు, వార్డు సభ్యులు సుధాకర్, గజ్జెల్లి పరశురాములు, నాయకులు రామచంద్రు, బీరయ్య, సత్యనారాయణ, పెంటయ్య పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బీబీనగర్, జనవరి 13 : మండలంలోని వెంకిర్యాలలో గల లక్ష్మీనారాయణస్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన కసిరెడ్డి స్వప్నాబాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.లక్ష, సూర్యాపేటకు చెందిన నాగిరెడ్డి అపర్ణా చంద్రశేఖర్‌రెడ్డి రూ.50వేలు ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీపద్మావతి శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ధర్మకర్తలు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, డబ్బీకార్ రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● ఎస్ఐ నాగరాజు

ఆత్మకూరు(ఎం), జనవరి 13 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధానరోడ్డుపై ప్రజల కు అవగాహన కల్పించారు. పండుగలకు గ్రామాలకు వెళ్లే వారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానిత వ్యక్తు లు సంచరిస్తే తెలియజేయాలని కోరారు.

ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్

ఆటో డ్రైవర్ల డిమాండ్ల పత్రాన్ని తీసుకుంటున్న ఎండీ ఇమ్రాన్

భువనగిరి అర్బన్, జనవరి 13 : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు ప్రతి నెల రూ.10వేలు జీవన భృతి కల్పించి ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన స్వయం కృషి ఆటో యూనియన్ సభ్యుల సమావేశంలో ఆటో కార్మికుల డిమాండ్ల పత్రాన్ని ఆయన స్వీకరించి మాట్లాడారు. భువనగిరి కొత్త బస్టాండ్‌లో ఆటోలకు స్టాండ్ కేటాయించాలన్నారు. రాష్ట్రంలో రవాణా రంగంలో సుమారుగా 15 లక్షల మంది ఆటోలు నడుపగా పరోక్షంగా 40 లక్షల మంది కుటుంబ సభ్యులు వారిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోక పోతే వాహన రంగంపై ఆధారపడిన ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులు ఆటోల్లో ఎక్కకపోవడంతో ప్రస్తుతం రోజుకు రూ.200 నుంచి 300 మాత్రమే సంపాదించడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్ల నరేశ్, ఉపాధ్యక్షులుగా సిద్ధంకి శ్రీనివాస్, మర్రి శివ, ప్రధాన కార్యదర్శిగా తారాల ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా బోడ స్వామి, మాటూరి సతీశ్, కోశాధికారిగా బండారి సుమన్, కార్యవర్గ సభ్యులుగా ఏర్పులే ఎల్లయ్య, మాటూరి శీను, స్వామి, సత్యనారాయణ, రవి, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో హన్మాపురం సర్పంచ్ మృతి

● నివాళులర్పించిన ప్రముఖులు

రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 13 : మండలంలోని హన్మాపురం సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి(62) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని రాజిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బారు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాశ్‌గౌడ్ ఉన్నారు.

కొలనుపాక సోమేశ్వరాలయంలో కర్ణాటక మాజీ మంత్రి రేవన్నను సన్మానిస్తున్న అర్చకులు

సోమేశ్వరుడిని దర్శించుకున్న కర్ణాటక మాజీ మంత్రి రేవన్న

ఆలేరు రూరల్, జనవరి 13 : కర్ణాటక మాజీ ఆర్థికశాఖ మంత్రి రేవన్న శనివారం మండలంలోని కొలనుపాకలో గల సోమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ పాల్గొన్నారు.

సుద్దాల అశోక్ తేజకు అభినందనలు

సుద్దాల అశోక్ తేజకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ప్రతినిదులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 13 : జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజను రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లో కలిసి అభినందించారు. సాహిత్య పరంగా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రావి నారాయణరెడ్డి జీవిత విశిష్టత నేటి తరానికి తెలిసేలా పాట రాయాలని కోరారు. కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాసు, సలహాదారు భువనగిరి సత్యనారాయణ, సభ్యులు విజయకుమార్, ఉదయకుమార్, రాజలింగం పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

భూదాన్ పోచంపల్లిలో శ్రీరామ అక్షింతలు ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

తుర్కపల్లి, జనవరి 13 : అయోధ్య రాముడి అక్షింతలను శనివారం మండల కేంద్రం, జగ్యాతండాలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, సర్పంచులు పడాల వనితాశ్రీనివాస్, జ్యోతీభాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాకలో శనివారం అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జంగ గిరిజ, మనోజ్, సౌర్య, సంజయ్, సంగీత్, అభిలాశ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్‌లో శ్రీసాయిధత్త పీఠాధిపతి రామానంద ప్రభూజీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగిశెట్టి వెంకటేశ్, ఎంపీటీసీ మడిగె నర్సింహ, ఈరేకార్ నాగరాజు, గుమ్మడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని అయోధ్య శ్రీరామ అక్షింతల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో బల్ల దుర్వాసులు, ఎన్నం శివకుమార్, నోముల గణేశ్, చిక్క కృష్ణ, దోర్నాల సత్యం, రాజు పాల్గొన్నారు.

మోత్కూరు : దాచారంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అయోధ్య రాముడి తలంబ్రాలకు గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు.

రామన్నపేట : మండలకేంద్రంలో ఇంటిఇంటికి అక్షింతల వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో జెల్ల వెంకటేశం, కన్నెకంటి వెంకటేశ్వరచారి, సింధం లింగయ్య, సాల్వేరు లింగం కొమ్ము యాదయ్య, ఈతాపుల క్రాంతికుమార్, జాడ మహేశ్, నిఖిల్, వేణుమాదవ్ ఉన్నారు.

డైనేజీ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ దామోదర్‌గౌడ్

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

బొమ్మలరామారం, జనవరి 13 : మండలంలోని మర్యాల గ్రామంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ నిధుల నుంచి మంజూరైన రూ.35లక్షలతో 3వ వార్డులో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్ శనివారం ప్రారంభించాడు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెల్లంకిలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

రామన్నపేట, జనవరి 13 : మండలంలోని వెల్లంకిలో వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఎడ్ల నరేందర్‌రెడ్డి, తాటిపాముల కిరణ్, రాము, సాయి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

గుండాల, జనవరి 13 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ జలకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదుకు 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ పాసైన వారు అర్హులని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6 వరకు తాసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ జాబితా విడుదల అవుతుందని, తదుపరి ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తు లేదా అభ్యంతరాలను తెలుపవచ్చని, ఏప్రిల్ 4న తుది జాబితా విడుదలవుతుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 73 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.

బహుమతులు అందిస్తున్న యువ పారిశ్రామిక వేత్త కుంభం కీర్తిరెడ్డి

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

భువనగిరి అర్బన్, జనవరి 13 : పట్టణంలోని ఇందిరానగర్‌లో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలను యువ పారిశ్రామిక వేత్త కుంభం కీర్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొత్నాక్ ప్రమోద్‌కుమార్, పడిగెల రేణుకాప్రదీప్, ఈరపాక నర్సింహ, నాయకులు జహంగీర్, ప్రదీప్ పాల్గొన్నారు.

ప్రాణం కన్నా పతంగులు విలువైనవి కావు

● ట్రాన్స్‌కో డీఈ మల్లికార్జున్‌రావు

ఆత్మకూరు(ఎం), జనవరి 13 : ప్రాణం కన్నా పతంగులు విలువైనవి కావని, గ్రామాల్లో పిల్లలు, పెద్దలు పతంగులు ఎగరవేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్‌కో డీఈ దంతూరి మల్లికార్జున్‌గౌడ్ సూచించారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ తీగలకు చుట్టుకున్న పతంగులను తీసే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని, విద్యుత్ అంతరాయం, ఇంట్లో ఉండే విలువైన వస్తువులు కూడా దగ్ధమయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ తీగలకు, ట్రాన్స్‌పార్మర్లకు పతంగులు చిక్కుకున్నప్పుడు నిర్లక్ష్యంగా తీసుకునే ప్రయత్నం చేయొద్దని సూచించారు.

రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ మత విద్వేషాలు

● సీపీఎం మండల కార్యదర్శి వెంకటనర్సు

మోత్కూరు, జనవరి 13 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శనివారం మండలంలోని పాలడుగులో గ్రామ శాఖ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పదేండ్లుగా ప్రజల సమస్యలను విస్మరించిందని దుయ్యబట్టారు. ఇప్పుడు రామమందిరం పేరుతో ప్రజలను విద్వేషాలకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, ముత్తమ్మ, చంద్రయ్య, సోమరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో హోమం

మోత్కూరు, జనవరి 13 : సంక్రాంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఎల్ఎన్ శర్మ, ముదిరాజ్ అధ్యక్ష, కార్యదర్శులు మన్నె భీమయ్య, కోమటి మత్స్యగిరి పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు

ఆత్మకూరు-కోరటికల్ దారిలో ఉన్న కోతులు

కోతుల బెడదను తొలగించరూ...

ఆత్మకూరు(ఎం) మండలంలోని గ్రామాల్లో కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇండ్లపై చేరి బీభత్సం చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. రోడ్డు వెంటే వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

– ఆత్మకూరు(ఎం), జనవరి 13

నిత్యవసర సరుకుల పంపిణీ

చౌటుప్పల్, జనవరి 13 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లికి చెందిన గాదె బాబురావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. సాయి యాదాద్రి సేవా సంస్థ సభ్యులు శనివారం అతడిని పరామర్శించి 50కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బు వరమ్మావెంకటయ్య, శంకర్‌రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్, భిక్షమాచారి, రమేశ్ గుప్తా పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

ఆస్సెట్ లికవలీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", " ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా వివరాలు కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 01) M/s. చిత్రాలయ స్టూడియోస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని శ్రీమతి పైపల్లి గాయత్రి సుధాకర్, ప్లాట్ నం. 2, ఫేజ్-3, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073, తెలంగాణ. హామీదారు (లు) : 02) a) శ్రీమతి పైపల్లి గాయత్రి సుధాకర్ భర్త పైపల్లి సుధాకర్ రెడ్డి, ప్లాట్ నం.2, ఫేజ్-3, కమలాపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500073, తెలంగాణ. 02) b) శ్రీ పి. సుధాకర్ రెడ్డి @ పి. సుధాకర రెడ్డి తండ్రి లేటు పి. జయరామ రెడ్డి, ప్లాట్ నం.2, ఫేజ్-3, కమలాపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500073, తెలంగాణ.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: 30-11-2023 నాటికి రూ. 48,24,013.72 మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

శ్రీ పి. సుధాకర రెడ్డి @ పి. సుధాకర రెడ్డి లేటు పి. జయరామ రెడ్డికి చెందిన, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా యాదగిరిగుట్ట, రిజిస్ట్రేష